
యాదేవీ సర్వ భూతేషు
శక్తి రూపేణ సంస్థిత
నమస్తస్యై నమస్తస్యై నమో నమః

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

అక్టోబరు, 2021 సంపుటి 11, సంచిక 5

www.namastenri.net


పాఠకులందరికీ
విజయదశమి శుభాకాంక్షలు





# హుజూరాబాద్ బ్యాలెట్‌లో 'ఉద్యమ' గుర్రాలు

3వ పేజీలో...



బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... 9వ పేజీలో...



ఆచార్య డేట్ ఫిక్స్ 13వ పేజీలో...



ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్...బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం 4వ పేజీలో...


SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA PHARMA VALLEY
PHARMA CITY, HYDERABAD
OFFER PRICE
₹3999/-
per Sq YD
Including
Maintaince &
Club House
SAMOOHA
PROJECTS
amazon
OUR PROJECTS :
SAMOOHA
GREEN PHARMA ONE
SAMOOHA
PHARMA VALLEY
SAMOOHA
GOLDEN GATE
SAMOOHA
PHARMA VILLAGE
SAMOOHA
VAARI SONTHILLU
SAMOOHA
PHARMA AVENUE
+91 9652659730 / +91 7780698936
www.samoohaprojects.com

# హుజూరాబాద్ బ్యాలెట్‌లో 'ఉద్యమ' గుర్రాలు

హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయం ముంచుకొస్తోంది. నామినేషన్ల అనే ప్రధాన ఘట్టం పూర్తైంది. అందరూ అనుకుంటున్నట్లుగానే బీజేపీ ఈటల రాజేందర్ ను తన అభ్యర్థిగా ప్రకటించింది. ఇక టీఆర్ఎస్



అభ్యర్థిగా గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ అభ్యర్థిగా బల్మూరు వెంకట్ ఖరారయ్యారు. ఈ ముగ్గురు కూడా ఉద్యమాల నేపథ్యం ఉన్నవారే. ఈటల రాజేందర్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలమైన పాత్ర పోషిస్తే, గెల్లు శ్రీనివాస్ కూడా విద్యార్థి ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించిన వారే. ఇక.. బల్మూరు వెంకట్ కాంగ్రెస్ విద్యార్థి సంఘంలో కీలక బాధ్యతల్లో ఉన్నవారే. దీంతో బ్యాలెట్ అంతా 'ఉద్యమం' చుట్టూనే తిరుగుతోంది. ఈ మూడు పార్టీలూ బరిలోకి దిగినా.... ఎన్నికలు మాత్రం టీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగానే కొనసాగుతున్నాయి. మరోవైపు హుజూరాబాద్ బాధ్యతలను ట్రబుల్ షూటర్ హరీశ్ రావు భుజానికెత్తుకున్నారు. ఎలాగైనా గెల్లు శ్రీనివాస్‌ను గెలిపించి, సీఎం కేసీఆర్ వద్ద మార్కులు కొట్టేయాలన్న గట్టి ప్లాన్‌లోనే ఉన్నారు. ఇందులో భాగంగా కులాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈటలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందుకు మిగతా మంత్రులు కూడా హరీశ్‌కు సహకరిస్తున్నారు. అయితే విచిత్రం ఏమిటంటే... ఎన్నికల నోటిఫికేషన్ రాక మునుపు ఎంతైతే వేడి ఉండిందో... నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఆ వేడి తగ్గిందనే చెప్పాల్సి ఉంటుంది.

బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముందు నుంచీ ఓ వ్యూహం ప్రకారం వెళ్తున్నారు. తనకూ, సీఎం కేసీఆర్‌కు మధ్యే ప్రధాన పోటీ అన్నట్లుగా ముందు నుంచీ చిత్రీకరిస్తూ వస్తున్నారు. తనకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ 'దళిత బంధు'తో సహా ఇతర పథకాలనూ ప్రకటించారని తీవ్రమైన ప్రచారం చేశారు. నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనే విరుచుకుపడ్డారు. దీనికి



బీజేపీ రాష్ట్ర నాయకత్వం, జాతీయ నాయకత్వం కూడా ఈటలకు పుష్కలంగా అండగా నిలిచింది. అంతేకాకుండా ఈటల 'బీసీకార్డు' ను కూడా విరివిగానే ఉపయోగించారు. అయితే నోటిఫికేషన్ వెలువడ్డాక మాత్రం మొదట్లో ఉన్న వేడి



కనిపించడం లేదని కొందరి వాదన.

అయితే సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగానే ఈ వేడిని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్న వాదన ఒకటి ఉంది. ఈటల ముందు నుంచి కూడా 'బీసీకార్డు' ను విరివిగా ఉపయోగించి, సీఎం కేసీఆర్ శిబిరాన్ని దెబ్బకొట్టాలని చూస్తున్నారు. అయితే సీఎం కేసీఆర్ ఈ విషయాన్ని ముందే పసిగట్టి, ఈటల వ్యక్తిగత జీవితాన్ని ఉదహరిస్తూ, ఈటల భార్య సామాజిక నేపథ్యాన్ని తెరపైకి తెచ్చారు. దీంతో ఈటల కాస్త ఇరకాటంలో పడ్డట్టైంది. ఈటల బీసీ కార్డుతో రాష్ట్ర నేతగా తనను తాను తెరపైకి తెచ్చుకుంటున్న క్రమంలో ఈటల వ్యక్తిగత జీవితాన్ని చూపిస్తూ... కేసీఆర్ బృందం ఆయన్ను కేవలం నియోజకవర్గ నేతగానే చూపించడానికి వ్యూహాలు పన్నారు. మరోవైపు దేశంలో బీజేపీ అవలంబిస్తున్న విధానాలను ఎండగడుతూ, ఈటలను దెబ్బతీయాలని కూడా టీఆర్ఎస్ వర్గం వ్యూహం పన్నింది. అందులో భాగంగానే

మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ... ఈటల గెలిస్తే గ్యాస్ సిలిండర్ ధర పెరుగుతుందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈటల మాత్రం... కేవలం రాష్ట్ర రాజకీయాలకే పరిమితమవుతూ, కేసీఆర్ పై, టీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారు.

నిర్మల్ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రత్యేకంగా ఈటల రాజేందర్‌ను సభకు పరిచయం చేయడం



బీజేపీ వ్యూహంలో భాగమనే చెప్పాల్సి వుంటుంది. నిర్మల్ వేదికగా తాము ఈ ఉప ఎన్నికకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇస్తున్నామన్న సంకేతాలను బీజేపీ పంపింది. ఓ రకంగా తెలంగాణ దృష్టినంతటినీ అమిత్‌షా హుజూరాబాద్ ఉప ఎన్నిక వైపు మళ్లించారని, ఇది ఈటలకు ప్లస్ అవుతుందని బీజేపీ రాష్ట్ర శాఖ ప్లాన్. అంతేకాకుండా తాజాగా బీజేపీ ప్రకటించిన జాతీయ కార్యవర్గంలోకి తెలంగాణ కోటా కింద ఈటల రాజేందర్‌ను తీసుకున్నారు. దీని ద్వారా సీఎం కేసీఆర్ వ్యతిరేక వర్గానికి బీజేపీలో పెద్ద పీట వేస్తున్నామని, ఆయన వ్యతిరేకులు ఎవరైనా పార్టీలోకి వస్తే, పెద్ద పీట వేస్తామన్న సంకేతాలను కూడా బీజేపీ ఇచ్చినట్లయింది. అయితే హుజూరాబాద్ ఉప ఎన్నికల ప్రచారానికి బీజేపీ జాతీయ నాయకులు వస్తే, ఇబ్బంది పడతామన్న భావనలో ఈటల ఉన్నట్లు సమాచారం. ఈ ప్రచారంలో జాతీయ అంశాలు గనక చర్చకు వస్తే, ప్రజల్లో వ్యతిరేకత వచ్చే ఛాన్స్ ఉందని, ప్రచారం అంతా కూడా 'స్థానిక అంశాల' చుట్టే తింపాలన్నది ఈటల ప్లాన్.

ఇక కాంగ్రెస్ కూడా హుజూరాబాద్ ఉప ఎన్నికపై దృష్టి పెట్టింది. అత్యంత యువకుడు, పైగా ఉద్యమాల నేపథ్యం వున్న బల్మూరు వెంకట్‌ను రంగంలోకి దింపింది. రేవంత్ రెడ్డి పీసీసీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యువతతో పాటు కార్యకర్తల్లో కూడా ఉత్సాహం పెరిగింది. ఇదే ఊపుతో హుజూరాబాద్‌లో కనీసం డిపాజిట్ తెచ్చుకోవాలన్న ఉత్సుకతతో కాంగ్రెస్ శిబిరం పావులు కదుపుతోంది. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ వాతావరణంలో కాంగ్రెస్ ఎంత మేర సక్సెస్ అవుతుందన్నది ప్రశ్న.

# ప్రజా సంగ్రామ యాత్ర సక్సెస్... బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రాష్ట్రంలో నిర్వహించిన ప్రజా సంగ్రామ యాత్ర తొలిదశ పాదయాత్ర పూర్తయింది. ఆగస్టు 28న చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. మొత్తం 8 జిల్లాల్లోని 19 అసెంబ్లీ, 6 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా.. 36 రోజుల పాటు 438 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు. 34కు పైగా సభలు నిర్వహించి ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడి ఆయా ప్రాంతాల్లోని బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం వచ్చేలా చేశారు. పాదయాత్రలో ప్రజలను కలుస్తూ.. వారి సమస్యలు వింటూ.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేశారు. అంతేకాదు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి కూడా వివరించి బిజెపికి అనుకూలంగా పాదయాత్ర పొడవునా రైతులు, నిరుద్యోగులు, మహిళల సహా వివిధ వర్గాల నుంచి సుమారు 11 వేలకి పైగా వినతి పత్రాలు ఆయన స్వీకరించారు. బండి సంజయ్ పాదయాత్రలో ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు, ఆరుగురు కేంద్రమంత్రులు, పలువురు జాతీయ నాయకులు పాల్గొన్నారు.



గడీల పాలనను భారతీయ జనతా పార్టీ అంతం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్ర మొదటి విడత హుస్నాబాద్‌లో శనివారం సాయంత్రం ముగిసింది. ఈ సందర్భంగా భారీ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు కేంద్రమంత్రి స్మృతి ఇరానీ హాజరయ్యారు. ఈ సభలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజా సంగ్రామ యాత్ర ఇకపై కూడా కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలయ్యే ప్రతి పథకానికి కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయన్నారు. కానీ, ఈ ప్రభుత్వం అన్ని కుల వృత్తులను దెబ్బతీసింది. హుజూరాబాద్‌లో ఈటల రాజేందర్ విజయాన్ని టీఆర్ఎస్ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. తాను హిందుత్వం గురించి మాట్లాడితే తప్పా? అని ప్రశ్నించారు బండి సంజయ్. రాష్ట్రంలో హిందువుల పరిస్థితి ఏమిటో అందరికీ తెలిసిందేనన్నారు. 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడవద్దా? అని ప్రశ్నించారు. బీజేపీ, బండి సంజయ్ హిందూ ధర్మం కోసమే పోరాడుతుందన్నారు. రామరాజ్యం కావాలో.. తాలిబన్ల రాజ్యం కావాలో తేల్చుకోవాలని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.ఇది బీజేపీ స్వాగత సభ అని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత వైద్యం, విద్య విషయంలో మొదటి సంతకం చేస్తామని అన్నారు బండి సంజయ్. 2023లో బీజేపీ అధికారంలోకి వస్తుందని, అందరికీ ఉచితంగా వైద్యం అందిస్తామని, స్కూళ్లను అభివృద్ధి చేస్తామని బండి సంజయ్ తెలిపారు. 36 రోజులపాటు, 348 కిమీ మేర పాదయాత్ర చేసినట్టు ఆయన పేర్కొన్నారు. లక్షల కోట్లతో ప్రాజెక్టులు ఎవరికోసం కడుతున్నారని, పాదయాత్రలో ఎవర్ని అడిగినా ఒక్క చుక్కనీరు కూడా రాలేదని చెబుతున్నారని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి ఎందుకు అని బండి సంజయ్ ప్రశ్నించారు.













**ఊహించిన దాని కంటే బాగా...**

“ఈ పాదయాత్ర ఊహించిన దానికంటే కూడా బాగా జరిగింది. ఇంత పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొంటారని అనుకోలేదు. హైదరాబాద్ వరకే స్పందన ఉంటుంది ఆ తర్వాత ఉండదనుకున్నాం. కానీ, వివిధ జిల్లాల్లోని గ్రామీణ ప్రాంతాల్లోనూ మంచి స్పందన వ్యక్తమైంది. మరో రెండున్నరేళ్ల తర్వాతే అసెంబ్లీ ఎన్నికలుండగా ఇప్పుడు పాదయాత్ర చేపట్టడం సరైనదికాదేమోనని చాలామంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు.

ఐతే పాదయాత్రకు కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన స్పందన చూశాక ఇప్పుడు చేయడమే మంచిదైందని భావిస్తున్నాం. ప్రభుత్వ అప్రజాస్వామిక, నియంత ృత్వ విధానాలను గట్టిగా వ్యతిరేకించే సరైన పార్టీ, నాయకుడు వచ్చారనే భావన ప్రజల్లో కలిగింది.

**ప్రతికూల పరిస్థితుల్లో కొనసాగించాం**

భారీవర్షాలు, ఆ వెంటే ఎండలు ఇలా ప్రతికూల పరిస్థితుల్లో ఈ యాత్రను ప్రారంభించాం. పార్టీ జాతీయ నాయకత్వం, ముఖ్యనేతలు ఏ పాదయాత్రలోనూ ఈ స్థాయిలో భాగస్వాములు కాలేదు. పాదయాత్రలో పాల్గొనేందుకే తాను నిర్మల్‌కు వచ్చానంటూ కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించడం కేడర్‌లో, నాయకుల్లో కొత్త ఉత్సాహాన్ని కలిగించింది.

**సమస్యల తీవ్రత తెలిసొచ్చింది**

ప్రజాసంగ్రామయాత్ర ద్వారా టీఆర్ఎస్‌పై, స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులపై ఉన్న ప్రజా వ్యతిరేకత, ఆగ్రహం బయటపడింది. రాష్ట్రంలో నిరుద్యోగసమస్య తీవ్రత తెలిసొచ్చింది. ఉన్నత చదువులు చదివినా, తగిన విద్యార్హతలు ఉన్నా ఉద్యోగాలు రాకపోవడం, గత ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భ ృతి ఇప్పటికీ నెరవేరకపోవడంపై యువతలో తీవ్రస్థాయిలో కోపోద్రేకాలు వ్యక్తమవుతున్నాయి.

రైతన్న తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురైన తీరును పాదయాత్రలో దగ్గర నుంచి చూడగలిగాం. రుణమాఫీ కాకపోవడం, పేదలకు డబుల్ బెడ్‌రూంలు అందకపోవడం, కరోనా సమయంలో అన్నీ అమ్ముకుని చికిత్స చేయించుకోవాల్సి వచ్చిందనే ఆవేదన వివిధ వర్గాల్లో వెల్లడైంది.

**టీఆర్ఎస్ విమర్శలే యాత్ర విజయానికి కొలమానం**

బీజేపీ ఎక్కడుందని గతంలో ప్రశ్నించిన టీఆర్ఎస్ ముఖ్యనేతలు పాదయాత్ర సాగిన 36 రోజులూ మాపై విమర్శలు సంధించారు. దీనిని బట్టి మా యాత్ర ఆశించిన స్థాయి కంటే ఎక్కువగానే విజయవంతమైందని భావిస్తున్నాం.

ప్రజా సంగ్రామ యాత్ర’ తొలిదశ పాదయాత్ర ఆగస్టు 28న చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైంది. మొత్తం 8 జిల్లాల్లోని 19 అసెంబ్లీ, 6 పార్లమెంట్ నియోజకవర్గాల మీదుగా.. 36 రోజుల పాటు 438 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేశారు.

# నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఫలప్రదం

## సమావేశాలు... చర్చలతో బిజీ బిజీ




భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవలి అమెరికా పర్యటన విజయవంతమైంది. 65 గంటల పాటు అమెరికా గడ్డపై గడిచిన మోదీ దాదాపు 20 సమావేశాల్లో పాల్గొన్నారు. అమెరికా పర్యటనలో తొలిరోజు 23న ఐదు సమావేశాల్లో మోదీ పాల్గొన్నారు. అందులో పలు దిగ్గజ కంపెనీల సీఈవోలతో పాటు యూఎస్ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో కూడా మోదీ సమావేశమై పలు విషయాలను చర్చించారు. ఆస్ట్రేలియా, జపాన్ ప్రధానులతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. మూడు అంతర్గత భేటీలు కూడా జరిపారు. మరుసటి రోజు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. అదే రోజు క్వాడ్ సదస్సులో పాల్గొన్నారు. 24వ తేదీన నాలుగు అంతర్గత భేటీలు నిర్వహించిన మోదీ



25వ తేదీన అమెరికా నుంచి భారత్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. మోదీ అమెరికా టూర్ సక్సెస్ అయ్యిందని విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ ప్రకటించారు.

అమెరికా పర్యటనలో భాగంగా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతంపై చర్చించినట్లు మోదీ తెలిపారు. వాటిలో రక్షణ, భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు ఉగ్రవాద నిర్మూలన, అఫ్గాన్ పరిణామాలు కీలకంగా ఉన్నాయని, రాబోయే ఏళ్లలో భారత్, అమెరికా బంధాలు మరింత బలోపేతం అవుతాయని మోదీ ట్విటర్ వేదికగా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతీ పర్యటనలాగే ఈ అమెరికా పర్యటన కూడా తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పాదకత సాధించిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

157 పురాతన వస్తువులు భారత్‌కు తెచ్చిన మోదీ

అమెరికా ప్రభుత్వం మోదీకి కొన్ని కానుకలు అందజేసింది. భారత్‌కు చెందిన అపురూపమైన ఆ కానుకలను ప్రధాని మోదీ భారత్‌కు తీసుకొచ్చారు. వాటిని మోదీ ఎంతో ఆసక్తిగా తిలకించారు. 157 పురాతన కళాకృతులను అమెరికా రిటర్న్ గిఫ్ట్ కింద మోదీకి అందజేసింది. క్వాడ్ దేశాల సదస్సులో భాగంగా మోదీ ఆ దేశాల అధినేతలకు కూడా కానుకలు అందజేసిన విషయం తెలిసిందే. అమెరికా అందజేసిన కళాకృతుల్లో భారత్ నుంచి అక్రమంగా రవాణా చేయబడిన వస్తువుల జాబితాలో క్రీస్తు పూర్వం 2000 నాటి రాగి వస్తువులతో పాటు పలు యాంటిక్ వస్తువులు, 2వ సీఈ (కామన్ ఎరా) టెర్రకోట వస్తువులు ఉన్నాయి. దాదాపు 45 పురాతన వస్తువులు సాధారణ యుగానికి ముందు (బీసీఈ) చెందినవిగా ప్రభుత్వం తెలిపింది.

**ఐక్యరాజ్యసమితి వేదికపై....**

భారత్‌లో ప్రవేశపెట్టిన సంస్కరణలు ప్రపంచాన్నే మారుస్తున్నాయని ఐరాస 76వ సమావేశంలో మోదీ పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమాన అభివృద్ధి అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ మా నినాదమని చెప్పారు. వ్యక్తి ప్రయోజనం కంటే సమాజ ప్రయోజనమే ముఖ్యమని, దేశంలో 36 కోట్ల మందికి బీమా సౌకర్యం కల్పించామన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాలు పాముకు పాలు పోస్తున్నామని అర్థం చేసుకోవాలని, ఉగ్రవాదాన్ని రాజకీయ పనిముట్టుగా వాడే దేశాలు చివరకు అది తమను కూడా కబళిస్తుందని గ్రహించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఐక్యరాజ్యసమితి వేదికగా పాక్‌కు హితబోధ చేశారు. ఆఫ్ఘనిస్తాన్, కరోనా, ఇండోపసిఫిక్, అంతర్జాతీయ సవాళ్లు.. వంటి అనేక అంశాలను ప్రధాని తన సందేశంలో ప్రస్తావించారు.

**భారత్, అమెరికా దేశాల బంధం మరింత బలోపేతం - ప్రధాని మోదీ**

అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో భారత్, అమెరికా దేశాల బంధం మరింత బలోపేతం కావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. ఇరుదేశాల మధ్య వ్యాపార భాగస్వామ్యం మరింత పటిష్టమవ్వాలని, ఇరుదేశాల వాణిజ్య బంధానికి ఎంతో ప్రాధాన్యం ఉందని చెప్పారు. అమెరికా



# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:11 October : 2021 Issue: 5




Editor, Printer, Publisher
**Subba Rayudu**
mahacityeditor@gmail.com

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

## టాటా చేతికి ఎయిరిండియా

భారీ నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను టాటా సన్స్ సొంతం చేసుకుంది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా ప్రకటించింది. టాటా సన్స్ బిడ్‌కు కేంద్ర మంత్రుల కమిటీ ఆమోదం తెలిపినట్లు వెల్లడించింది. డిసెంబర్ నాటికి టాటా గ్రూప్ చేతికి ఎయిరిండియా రానుంది. 68 ఏళ్ల తర్వాత మళ్లీ టాటా చేతికి ఎయిరిండియా రానుంది. ఎయిరిండియా కోసం టాటా సన్స్, స్పైస్ జెట్ పోటా పోటీగా బిడ్ వేశాయి. అయితే, చివరకు టాటా సన్స్ గ్రూప్ బిడ్ ను దక్కించుకుంది.






పర్యటనలో భాగంగా మోదీ ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ తో భేటీ అయ్యారు. ఇరు దేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. కొవిడ్-19పై పోరాటం సహా విస్తృత ప్రాధాన్యతా అంశాలపై శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీస్ లో సుమారు గంటపాటు చర్చించారు. పర్యావరణ పరిరక్షణ, ఉగ్రవాద ముప్పు నివారణ, అఫ్గానిస్థాన్ పరిణామాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత నౌకాయానం సహా ఆర్థిక, రక్షణ సంబంధ వ్యవహారాల్లో పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవాలని, స్నేహాన్ని మరిన్ని కొత్త రంగాలకు విస్తరించుకోవాలని ఈ చర్చల్లో నిర్ణయించారు. బైడెన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఇద్దరు నేతలు ముఖాముఖీ కలుసుకోవడం ఇదే ప్రథమం. ఇప్పటి వరకు ఫోన్ ద్వారా సంభాషించుకున్నారు. వర్చువల్ సమావేశాల ద్వారా మాత్రమే కలుసుకున్నారు. 2014, 2016లలో వీరు కలుసుకున్నప్పటికీ అప్పుడు బైడెన్ అమెరికా ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

**అమెరికా సీఈవోలతో చర్చలు ఫలప్రదం**

అమెరికా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కంపెనీ సీఈవోలు (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లతో సమావేశమయ్యారు. భారత్‌లో విస్తృత అవకాశాలను వివరిస్తూ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని వారిని కోరారు. వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో క్రిస్టియానో అమోన్ (క్వాల్కమ్), శంతనూ (అడోబ్), మార్క్ విడ్మర్ (ఫస్ట్ సోలార్), వివేక్ లాల్ (జనరల్ ఆటోమేటిక్స్), స్టీఫెన్ ఏ స్క్వార్జ్‌మన్ (బ్లాక్‌స్టోన్) కంపెనీ సీఈవోలతో ప్రధాని భేటీ అయ్యారు. అడోబ్ సీఈవో శంతనూతో భేటీలో మోదీ డిజిటల్ ఇండియా పథకం గురించి ప్రధానంగా చర్చించారు. ఆరోగ్యం, విద్య, పరిశోధన రంగాల్లో డిజిటల్ పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడంపై వీరి చర్చ సాగింది. అలాగే.. కృత్రిమ మేధ, స్టార్టప్ సంస్థల ప్రాముఖ్యం గురించి కూడా తమ చర్చలో ప్రముఖంగా ప్రస్తావన వచ్చిందని శంతనూ నారాయణ్ తెలిపారు. 'అడోబ్ సంస్థ భారతదేశంలో ఇంకా ఏం చేయగలదనే అంశంపైనా మేం మాట్లాడుకున్నాం' అని ఆయన వెల్లడించారు. కొవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ క్లాసులే జరుగుతున్నందున.. భారత్‌లోని ప్రతి విద్యార్థికీ వీడియో, యానిమేషన్ విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న ఆకాంక్షను శంతను వెలిబుచ్చినట్లు సమాచారం. ప్రతి విద్యార్థికీ స్మార్ట్ విద్యను అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమంటూ మోదీ కూడా ఆయనతో ఏకీభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కొవిడ్ శకంలో డిజిటల్ విద్యకు ఒక భూమిక ఏర్పడిందని.. దాన్ని ఇంకా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని మోదీ పేర్కొన్నారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచుకునే క్రమంలో భాగంగా ముప్పై ప్రిడేటర్ డ్రోన్లను కొనే యోచనలో భారత్ ఉన్న నేపథ్యంలో.. మిలటరీ డ్రోన్ల తయారీలో ప్రపంచంలోనే అగ్రశ్రేణి సంస్థగా పేరొందిన జనరల్ ఆటమిక్స్ సీఈవో వివేక్‌లాల్‌తో ప్రధాని భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. వివేక్‌లాల్ జకార్తాలో జన్మించిన భారత సంతతి వ్యక్తి. ప్రస్తుతం కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. గత ఏడాదే జనరల్ ఆటమిక్స్ సీఈవోగా నియమితులయ్యారు. ఆయనతో భేటీలో ప్రధాని మోదీ.. భారత రక్షణ పరిజ్ఞాన రంగం బలోపేతం, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం, ఇతర సంస్కరణల గురించి చర్చించారు. చిప్‌ల తయారీలో అగ్రగామి సంస్థ అయిన క్వాల్‌కామ్ సీఈవో క్రిస్టియానో అమన్‌తో మోదీ భేటీ అయ్యారు. భారత్‌లో 5జీ, పీఎం వాణి తదితర ప్రాజెక్టులపై సహకారంపై అమన్ ఆసక్తి చూపారు. భారత్‌లో టెలికమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడుల గురించి అమన్‌తో ప్రధాని చర్చించారు. దేశంలో సౌరశక్తి



వినియోగాన్ని గణనీయంగా పెంచడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా.. ఫస్ట్ సోలార్ సీఈవో మార్క్ విడ్మర్‌తో మోదీ భేటీ అయ్యారు. ఈ సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద 'ఫోటోవోల్టాయిక్' సెల్స్ సరఫరాదారు. అమెరికాలోని అరిజోనాకు చెందిన ఈ కంపెనీ.. మనదేశంలో 68.4 కోట్ల డాలర్ల (దాదాపు రూ.5 వేల కోట్లు) విలువైన, 3.3 గిగావాట్ల సామర్థ్యం కలిగిన కేంద్రం ఏర్పాటుపై ఇటీవలే ఒక ప్రకటన చేసింది. బ్లాక్‌స్టోన్ సంస్థ ప్రపంచంలోని అగ్రశ్రేణి పెట్టుబడుల సంస్థల్లో ఒకటి. పెన్షన్ ఫండ్లు, భారీ సంస్థలు, వ్యక్తుల తరఫున ఈ సంస్థ పెట్టుబడులు పెడుతుంది. బ్లాక్‌స్టోన్ సీఈవో స్క్వార్జ్‌మన్‌తో భేటీ భారతదేశంలో పెట్టుబడులకు మరింత ఊతమివ్వనుందని ఈ సమావేశం వివరాలను తెలుపుతూ ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది.




## నైపుణ్యాభివృద్ధిలో ఏపి యువతకు ఐఎస్‌బీ భాగస్వామ్యం

ఆంధ్రప్రదేశ్‌లోని యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామి కావడానికి హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) ముందుకొచ్చింది. జాతీయ నూతన విద్యా విధానం ప్రకారం కొత్త కోర్సుల్లో శిక్షణ ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ఏపీ ఇన్ఫార్మేషన్ టెక్నాలజీ అకాడమీతో (అపిట) కలిసి శిక్షణ కార్యక్రమాల్లో ఐఎస్‌బీ పాలుపంచుకోనుంది. ఈ మేరకు హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి సమక్షంలో ఏపీఎస్ఎస్‌డీసీ, అపిట, ఐఎస్‌బీ మధ్య ఒప్పందం జరగనుంది. ప్రవర్తన నైపుణ్యాలు, వ్యాపార దక్షత కోర్సుల్లో శిక్షణకు ఐఎస్‌బీ సహకారం అందిస్తుంది. ఔత్సాహికవేత్తలు, నిరుద్యోగ యువతకు చాలా తక్కువ ఫీజుతో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను పెంపొందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని ఏపీఎస్ఎస్‌డీసీ ఒక ప్రకటనలో పేర్కొంది.

## జమ్మూలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం




ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని జమ్మూలో నిర్మించేందుకు టీటీడీ పాలక మండలి ఆమోదం తెలిపింది. టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అధ్యక్షతన తిరుమల అన్నమయ్య భవన్‌లో నూతన బోర్డు తొలి సమావేశం ఇటీవల జరిగింది. ఇందులో ప్రధానంగా టీటీడీ చేపట్టే అభివృద్ధి, ఇతర మరమ్మతు పనుల టెండర్లను ఆమోదించారు. ఈ సమావేశంలో టీటీడీ ఈఓ డాక్టర్ జవహర్‌రెడ్డి, బోర్డు సభ్యులతోపాటు అదనపు ఈఓ ఏవీ ధర్మారెడ్డి, జేఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మయ్య, సీవీఎస్ఓ గోపినాథ్ జెట్టి పాల్గొన్నారు. జమ్మూలో రూ. 17.4 కోట్లతో శ్రీవారి ఆలయ నిర్మాణం టెండర్లను ఈ సమావేశంలో ఆమోదించారు. చెన్నై, బెంగళూరు, ముంబైలో టీటీడీ సమాచార కేంద్రాలు, శ్రీవారి ఆలయాల స్థానిక సలహా మండళ్ల ఛైర్మన్ల నియామకానికి ఆమోదం. చెన్నైలో ఏజే శేఖర్‌రెడ్డి, బెంగళూరులో రమేష్‌శెట్టి, ముంబైలో అమోల్‌కాలే నియామకం. రూ. 7.5కోట్లతో అలిపిరి కాలిబాట సుందరీకరణ పనుల టెండర్లకు ఆమోదం. టీటీడీలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు ఆప్కాస్ తరహాలో టీటీడీ కార్పొరేషన్ ఏర్పాటు, టీటీడీ ఉద్యోగుల ఆరోగ్య నిధి ఏర్పాటుకు ఆమోదం.

రూ. 2.61కోట్లతో తిరుమలలోని శ్రీ వరాహస్వామి విశ్రాంతి భవనం ఇలా పలు కార్యక్రమాలకు టీటీడి బోర్డ్ ఆమోదం తెలిపింది.

## పేదలందరికీ ఇళ్ళు పథకంలో రికార్డ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలందరికీ నవరత్నాల పథకంలో భాగంగా నిర్మిస్తున్న పేదలందరికీ ఇళ్లు పథకం రాష్ట్రంలో ఇదివరకెన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో నిర్మితమవుతూ కొత్త చరిత్రను సృష్టిస్తోంది. ఇళ్ళ నిర్మాణంతోపాటు ఇళ్ళ విస్తీర్ణం కూడా రికార్డ్ అని చెబుతున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్‌బీసీ), ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూనే.. వారు సూచించిన విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంలోనే ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. పట్టణాల్లోని కాలనీల్లో 435.56 చదరపు అడుగుల స్థలంలో, గ్రామాల్లో 653.34 చదరపు అడుగుల స్థలంలో ఇళ్ల నిర్మాణం సాగుతోంది. బెడ్‌రూమ్, హాలు, వంట గది, బాత్ రూమ్, వరండాతో ఇళ్లు రూపుదిద్దుకుంటున్నాయి. కాలనీల్లో ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ఈ దిశగా ఇప్పటికే రూ. 10 వేల కోట్లు వ్యయం చేసింది.






# కళావేదిక ఆధ్వర్యంలో బాలుకు స్వరాంజలి

న్యూజెర్సీలోని దత్తపీఠంలో ఉన్న ఈవెంట్ హాల్‌లో కూచిపూడి కళాకారిణి స్వాతి అట్లూరి నెలకొల్పిన కళావేదిక ఆధ్వర్యంలో ఎస్పీ బాలు వర్ధంతి వేడుకలు – బాలు స్వరాంజలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు ఉష, సుమంగళి, శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఎస్పిబికి నివాళులు అర్పించారు. సెయింట్ లూయిస్ కు చెందిన ప్రముఖ వ్యాఖ్యాత శ్రీమతి వింజమూరి సాహిత్య ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కళావేదిక సంస్థ ఎడ్వైజర్ కమిటీలో ఒకరైన ఫణి డొక్కా అట్లాంటానుంచి ఈ కార్యక్రమానికి వచ్చి, సంధానకర్తగా వ్యవహరిస్తూ బాలు గారితో తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా న్యూజెర్సీ బోర్డ్ ఆఫ్ పబ్లిక్ యుటిలిటీస్ కమిషనర్ ఉపేంద్ర చివుకులతో పాటు స్టెరిలీ ఎస్ స్టాన్లీ, శాంతి నర్రా , శాం జోషిలు హాజరయ్యారు. తానా, ఆటా, నాట్స్, టాటా, టిఎల్‌సీఏ, టీఎఫ్ఏఎస్, ఎన్నారైవీఏ, సిలికాన్ ఆంధ్రా, సాయి దత్త పీఠం శివ విష్ణు టెంపుల్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఎస్పీబీకి 'ఆటా' నివాళులు...స్వర నీరాజనం

అమెరికా తెలుగు సంఘం (ఆటా) డల్లాస్, టెక్సాస్ కార్యవర్గ బృందం 2021 సెప్టెంబర్ 25న ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మొదటి వర్ధంతి వేడుకలను ఏర్పాటు చేసింది. డల్లాస్‌కి చెందిన గాయనీగాయకుల చేత బాలు గాన సుధా స్మృతి అనే సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆటా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజశేఖర్ సూరిభొట్ల, సంతోష్ ఖమ్మమ్కర్, జానకి శంకర్, సాయి రాజేష్ మహాభాష్యం, సృజన ఆడూరి , ప్రభాకర్ కోట, చంద్రహాస్ మద్దుకూరి, శిరీష కోటంరాజు, నాగి వడ్లమన్నాటి, బాలాజి నరసింహన్, వీణ యెలమంచలి, జ్యోతి సాదు, మల్లిక సూర్యదేవర, రోషిని బుద్ధ లు ఎస్పీబీ పాడిన యాభైకి పైగా గీతాలను ఆలపించారు. ఆటా అధ్యక్షులు భువనేశ్ బుజాల, ఉత్తరాధ్యక్షులు మధు బొమ్మినేని బాలు గారితో ఆటా సంస్థ కి ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. అలానే ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్దలు ఆయన లేని లోటు ఎప్పటికి తీరదన్నారు.

# తెలుగు సాహిత్య సిరిసంపదలు కాపాడుకోవాలి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం, తానా సాహితీ విభాగం ఆధ్వర్యంలో ప్రతీ నెల ఆఖరి ఆదివారం నిర్వహిస్తోన్న నెల నెలా తెలుగు వెలుగు సాహిత్య సమావేశం సెప్టెంబర్ 26న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తానా పాలకమండలి అధిపతి డాక్టర్ బండ్ల హనుమయ్య మాట్లాడుతూ ఎంతో మంది సాహితీ మూర్తులు తరతరాలుగా మనకు అందించిన తెలుగు భాష, ఆ భాషలోని సాహిత్య సిరిసంపదలు ఎన్నటికి తరగన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో పని చేస్తున్న అనేక మంది ఆలిండియా ప్రస్తుత, రిటైర్డ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి ప్రపంచంలో ఆంగ్లభాషకున్న ప్రాధాన్యతను ఎవ్వరూ విస్మరించలేమని, విద్యార్థులు ఎన్ని భాషలు నేర్చినా ఆంగ్లభాష లో మంచి పట్టు సంపాదించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అయితే అదే సమయంలో తెలుగు భాష పట్ల నిర్లక్ష్యం తగదని వారు సూచించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహ కులు డాక్టర్ ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ పిల్లలకు బాల్య దశ నుంచే తెలుగు భాషపై అవగా హన, ఆసక్తి పెంపొందించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడిన కార్యకర్తలకు తానా ప్రపంచ సాహిత్య వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.




# పోస్టాఫీసుకు సిక్కు పేరు....

అమెరికాలోని హూస్టన్‌లో 2019లో దుండగుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన భారతీయ అమెరికన్ పోలీస్ అధికారి సందీప్ సింగ్ ధలీవాల్‌కు గౌరవార్థం వెస్ట్ హూస్టన్‌లోని ఓ పోస్టాఫీస్‌కు ధలీవాల్ పేరు పెట్టారు. 2019 సెప్టెంబర్ 27న ధలీవాల్ ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇద్దరు దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. దీంతో ధలీవాల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కాంగ్రెస్ సభ్యురాలు లిజీ ఫ్లేచర్ ధలీవాల్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ధలీవాల్ ప్రాణ త్యాగానికి గుర్తుగా వెస్ట్ హూస్టన్ పోస్టాఫీస్‌కు ఆయన పేరు పెడుతున్నట్లు ఆమె ప్రకటించారు.



# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...

తెలంగాణా సంస్కృతికి అద్దంపట్టే పండుగ బతుకమ్మ. వానాకాలంలో భూమంతా పచ్చపచ్చగా ఉండి పూలతో మొక్కలన్నీ శోభాయమానంగా ఉంటుంది. మనస్సులు పరవశించే ఈ మాసాల్లో వచ్చే పండుగ ఇది. మహిళ శక్తి స్వరూపిణిగా చెప్పే ఈ దసరారోజుల్లో వచ్చే సంబరాల్లో బతుకమ్మ పండుగ ముఖ్యమైనది. తమ పసుపు కుంకుమలు కలకాలం ఉండాలని, సౌభాగ్యంతో ఉండాలనీ తెలంగాణాలో తెలుగు ఆడపడుచులు బతుకమ్మను తంగేడుపూలతో మనోహరంగా అలంకరిస్తారు. తమ భర్తలు దీర్ఘాయుష్మలై ఉండాలని కోరుకుంటూ జరిపే ఈ పండుగ చూడముచ్చటగా ఉంటుంది.

అశ్వయుజమాసంలో వచ్చే ఈ పండుగకోసం కోడళ్ళు అత్తింటి నుంచి పుట్టింటికి వస్తారు. పుట్టింట్లో అమ్మ అనురాగాలు, అక్కాచెల్లెళ్ళ అప్యాయతలు, అమ్మమ్మ ముచ్చట్లతో ఆనందంగా ఉంటూ చేసుకునే ఈ పండుగ అందరికీ సంతోషాన్ని పంచిపెడుతుంది. ఈ నవరాత్రుల్లో మహిళలు నగలు ధరించి, పసుపు, చిలకపచ్చ, కుంకుమ రంగు చీరలతో ముస్తాబై బతుకమ్మలను పెట్టి వాటి చుట్టూరా తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాటలు పాడుతూ నాట్యం చేయడాన్ని తిలకిస్తుంటే కన్నులపండువగా ఉంటుంది. సాయంకాలంపూట బతుకమ్మలను తల మీద పెట్టుకుని భాజాభజంత్రీలతో ఊరేగుతూ, నదుల వద్ద, చెరువుల వద్ద నీటిలో ముంచి వాటిపై ఉంచిన పసుపు గౌరమ్మకు భక్తి పూర్వకంగా నమస్కరించి, తమ మాంగళ్యాన్ని సదా రక్షిస్తూ ఉండాలని కోరుకుంటూ తమ తాళిని గౌరమ్మకు అందించి నమస్కరిస్తుంటారు.


సీయాటెల్ తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్


సౌత్ ఆఫ్రికా తెలుగు సంఘం (TASA) బతుకమ్మ సంబరాలు

బతుకమ్మ అనే పదానికి తెలంగాణలో విభిన్నపర్యాయ పదాలు ఉన్నాయి. ముఖ్యంగా బతుకమ్మ అంటే పూలతో కూడిన అమరిక అని అర్థం. ఈ కాలంలో లభించే వివిధ రకాల పూలతో బతుకమ్మలను వెడల్పాటి ప్లేట్లలో కొన్ని వరుసల్లో పేరుస్తారు. వాటి మధ్యలో పసుపుతో చేసిన స్థూపాకారపు పదార్థాన్ని లేదా గుమ్మడి పువ్వులో నుంచి తీసిన మధ్యభాగాన్ని ఉంచుతారు. దీనినే చాలామంది బొడ్డెమ్మ అని పేర్కొంటారు. కొందరు బొడ్డెమ్మను దుర్గగా కూడా కొలుస్తారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉదయాన్నే వివిధ రకాల పూలు సేకరించి తీసుకువస్తారు. ముఖ్యంగా గునక, తంగేడు, తామర, అల్లి, కట్ల, టేకు, గోరింట, పట్టుకుచ్చులు వంటి పూలు తీసుకువచ్చి బతుకమ్మలను తయారు చేస్తారు. సాయంత్రం పేర్చిన బతుకమ్మలను తీసుకుని మహిళలంతా ఒక చోటకు వస్తారు.


ట్రై స్టేట్ తెలుగు అసోసియేషన్ (టిటిఎ) చికాగో ఏరియా, ఐర్లాండ్

దేవాలయాల ముందు ఈ బతుకమ్మలను మధ్యభాగంలో ఉంచి వాటి చుట్టూ అందరూ ఒకే గొంతుతో జానపద గీతాలను ఆలపిస్తారు. ఆ తరువాత బతుకమ్మలను దగ్గరలో ఉన్న చెరువులో నిమజ్జనం చేస్తారు. అనంతరం మహిళలు తమతో తెచ్చుకున్న సద్దులు వివిధ రకాలుగా చేసిన పిండి పదార్థాలు ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఇస్తినమ్మ వాయినం... పుచ్చుకుంటినమ్మ వాయినం అని చెప్పుకుంటారు.



## అమెరికాలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

అమెరికాలో వివిధ నగరాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బే ఏరియాలో టాటా ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. డల్లాస్‌లో టిపిఎడి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. అలాగే వివిధ నగరాల్లో బతుకమ్మ వేడుకలు జరిగాయి.


తెలంగాణ జాగృతి యునైటెడ్ కింగ్ డమ్ ఆధ్వర్యంలో లండన్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.















# పింగళి కుమార్తెకు అవార్డు

వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, శుభోదయం గ్రూప్-ఇండియా, సంయుక్త ఆధ్వర్యంలో ఆన్‌లైన్ వేదికగా మహాత్మాగాంధీ 152వ జయంతి వేడుకలు ఇటీవల ఘనంగా జరిపారు. వేడుకల్లో భాగంగా జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్య కుమార్తె ఘంటసాల సీతామహాలక్ష్మికి 'మహాత్మాగాంధీ వంశీ-శుభోదయం అవార్డు-2021'ని బహుకరించారు. మాచర్లలోని వారి స్వగృహంలో ఆమె కుమారులు జి.వి.ఎన్. నరసింహం ఆధ్వర్యంలో కన్నుల




పండుగగా నిర్వహించారు. వంశీ వ్యవస్థాపకులు శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు, లయన్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శుభోదయం గ్రూప్ నిర్వహణలో 5 ఖండాల నుంచి జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొని జాతిపితకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖనటి, మాజీ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ జమున రమణారావు గాంధీ దేశానికి చేసిన సేవల్ని కొనియాడారు. మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ 'నేటి యువతకు మహాత్ముని సేవల్ని గుర్తు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రసాద్ గొల్లనపల్లి, సుద్దాల అశోక్‌తేజ, మాధవపెద్ది సురేష్, రేలంగి నరసింహారావు, భువనచంద్ర, ఉపేంద్ర చివుకుల, చిట్టెన్‌రాజు వంగూరి ,ప్రసాద్ తోటకూర, శ్రీరామ్ శొంఠి, శ్రీనివాస్ గూడూరు, వెంకట్ ఎక్కా, శ్రీదేవి జాగర్లమూడి, హరి ఇప్పనపల్లి, గుణసుందరి కొమ్మారెడ్డి, లలితారామ్, రత్నకుమార్ కవుటూరు,జయ పీసపాటి , జొన్నలగెడ్డ మూర్తి, సత్యాదేవి మల్లుల, అనిల్‌కుమార్ కడించెర్ల, వెంకట సురేష్, తాతాజీ ఉసిరికల,వెంకటేశ్వరరావు తోటకూర,రాజేశ్ ఎక్కలి, జి. కృష్ణకిరణ్, జి. ప్రియాంక , టి. శైలూష, జి. కృష్ణ ప్రవీణ్, ఎమ్. ఛాయాదేవి, జి. వెంకటేశ్వరి, ఆర్. శైలజ, జి. గోపీకృష్ణ,ఎస్.ప్రత్యూష,వి.ఆర్.ఆర్.పద్మజ, బొమ్మన గౌరీదేవి, తెన్నేటి సుధ, శైలజ సుంకరపల్లి,వి ద్యార్థిని అనఘదత్త రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన తానా గ్రంధాలయం

తానా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన గ్రంధాలయం చాల అట్టహాసంగా ప్రారంభమైనది . ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున చిన్నారులు మహిళలు కూడా పాల్గొనటం విశేషం. సుమారు వెయ్యి కి పైగా పుస్తకాలతో వర్జీనియా తెలుగు ప్రజలకి అందుబాటులో ఉండటంపై కార్యక్రమానికి హాజరైన పెద్దలు హర్షం వెలిబుచ్చారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన తానా పూర్వపు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చైర్మన్ డా. హేమ ప్రసాద్ యడ్ల గారు తానా సజీవ చరిత్ర( నరిశెట్టి ఇన్నయ్య గారు రచించిన) పుస్తకాన్ని ఆవిష్కరించారు .ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక గ్రంధాలయం 40 ఏళ్ళ కల అని దానిని వాస్తవ రూపంలోకి తీసుకు వచ్చిన తానా కాపిటల్ రీజియన్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. వర్జీనియా, మేరీల్యాండ్ మరియు వాషింగ్టన్ డి.సి లో ఉన్న తెలుగు ప్రజలందరూ ఈ సువర? అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తానా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ ఉయ్యురు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ గ్రంధాలయం ప్రతి రోజూ అందుబాటులో ఉంటుంది అని వీకెండ్ లో చిన్నారులకి పెద్దలకి పుస్తక పఠనం, కథా చర్చలు తదితర ప్రత్యేక కార్యక్రమాలతో పాటు చిన్నారులకి ప్రత్యేకంగా గ్రూప్ డిస్కషన్, ఇన్డోర్ గేమ్స్ అందుబాటులో ఉంటాయి ఇది తొలి అడుగు మాత్రమే మున్ముందు మరిన్ని వినూత్న కార్యక్రమాలు, వసతులు తెలుగు వారికి అందుబాటులోకి తీసుకువస్తామని దీనికి మీ అందరి సహాయ సహకారాలు కూడా కావాలి అని విజ్ఞప్తి చేసారు భావితరపు తెలుగు యువత మరియు మహిళలు ఈ గ్రంధాలయ నిర్వహణకు స్వఛ్ఛందంగా తమవంతు సహకారం చెయ్యటానికి ముందుకు రావటం విశేషం. అన్ని తరాలకు అనుసంధాన వేదికగా ఈ ప్రాంగణం ఉపయోగపడుతుంది అని పలువురు అభిప్రాయపడ్డారు.



# విలాసవంతమైన విల్లాలతో నిర్మితమవుతున్న భు సత్వ



ఇన్నోవేటివ్‌గా ప్రాజెక్టులను కట్టడంలో పేరు తెచ్చుకున్న సాలార్‌పురియా సత్వ గ్రూపు ఎన్నో ప్రాజెక్టులను చేపట్టి రియల్ ఎస్టేట్‌రంగంలో పేరు ఉన్న సంస్థల్లో ఒకటిగా రాణిస్తోంది. కస్టమర్ల అభిరుచులను దృష్టిలో పెట్టుకుని పలు ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తోంది. ఇన్నోవేటివ్‌గా నిర్మాణాలను చేపట్టి పూర్తి చేయడం సత్వ గ్రూపు ప్రత్యేకత. సత్వ గ్రూపు చేపట్టిన ప్రాజెక్టుల్లో ఇప్పుడు అందరినీ ఆకటుకుంటున్న ప్రాజెక్టు భు..సత్వ.

**భు..సత్వ ప్రాజెక్టు**

హైదరాబాద్‌కు ఉత్తరదిశలో కొంపల్లి దగ్గర, వేగంగా అభివృద్ధిచెందుతున్న గౌడవల్లికి దాదాపు 250మీటర్ల దూరంలో ఈ ప్రాజెక్టు నిర్మితమవుతోంది. 600 ఎకరాల అటవీ రిజర్వ్ ప్రాంతం, బొమ్మాయి చెరువు, మగ్రికుంట వద్ద నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్టు పర్యావరణ ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునేలా నిర్మితమవుతోంది. ఆధునిక జీవన అవసరాలకు అను గుణంగా, నేటి సాంకేతిక అవసరాలకు అనుగుణంగా లగ్జరీ విల్లాలను నిర్మిస్తున్నారు. ల్యాండ్ స్కేపింగ్ గార్డెన్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారు. ఓఆర్‌ఆర్‌కు ఎగ్జిట్ 6 నుంచి 5 నిముషాల్లో ఈ ప్రాజెక్టుకు చేరుకోవచ్చు. ఆసుపత్రులు, చిన్నారుల పార్క్, ఐటీ కంపెనీలకు దగ్గరలో ఈ ప్రాజెక్టు ఉంది.




**ఇందులో ఎన్నో సౌకర్యాలను ఏర్పాటు చేశారు**

| | |
|---|---|
| బాస్కెట్‌బాల్ కోర్ట్ | ఇండోర్ షటిల్ కోర్ట్ |
| టెన్నిస్ కోర్ట్, | స్క్వాష్ కోర్ట్ |
| స్విమ్మింగ్‌పూల్ | గెస్ట్ రూమ్స్ |
| జిమ్నాజియం | యాంఫిథియేటర్ |
| చిన్నారులకోసం ప్రత్యేక | మల్టిపర్పస్‌హాల్ |
| ఆటస్థలం | వాటర్ రీసైక్లింగ్ |
| 24 గంటల భద్రత | |

ఇతర వివరాలకు ప్రాజెక్టు వెబ్‌సైట్‌ను చూడండి.
https://www.saketgroup.com/project/saket-bhusatva/
https://www.saketgroup.com/Saket_Bhusatva_Phase-II

# అటు నాణ్యత...ఇటు సంతృప్తే లక్ష్యంగా ఆస్పైర్ స్పేసెస్ ప్రాజెక్టులు



రియల్ ఎస్టేట్‌రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సంస్థగా, నాణ్యతతో కూడిన ప్రాజెక్టులను కట్టడం, కస్టమర్లకు సంతృప్తిని కలిగించేలా చూడటం వంటి లక్ష్యాలతో ఆస్పైర్ స్పేసెస్ సంస్థ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అనుభవశాలులైన వ్యవస్థాపకులు, ఉత్తమ వాస్తుశిల్పులు, ఇంటీరియర్ డిజైనర్లు, ల్యాండ్‌స్కేప్ స్పెషలిస్టులతో కూడిన బృందం ప్రాజెక్టులను నిర్మిస్తోంది. అందులో భాగంగా మియాపూర్ క్రాస్‌రోడ్డుకు సమీపంలో, మెట్రో స్టేషన్‌కు దగ్గరగా అమేయ ప్రాజెక్టు నిర్మితమవుతోంది.

అమేయా ప్రాజెక్టు

ఐజిబిసి ప్రీ-సర్టిఫైడ్ 100 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఇది. హైదరాబాద్ నగరంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న మియాపూర్ ప్రాంతంలోని నివాస స్థలంలో 1066 ఫ్లాట్‌లతో ఈ ప్రాజెక్టు నిర్మితమై అమ్మకానికి రెడీ అయింది. మీ జీవన అనుభవం యొక్క ప్రతి దశలో మీ జీవితానికి మరింత విలువను జోడించడానికి ఈ ప్రాజెక్ట్ తక్కువ సాంద్రత కలిగిన నిర్మాణాలతో అందరినీ ఆకట్టుకునేలా నిర్మితమై, గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్‌గా తయారైంది. 1210 స్క్వేర్‌ఫీట్ నుంచి 1940 స్క్వేర్‌ఫీట్‌లతో 2, 3 బెడ్‌రూమ్‌లతో ఈ అపార్టుమెంట్‌ను నిర్మించారు. ప్రతి ఫ్లాట్‌కు మధ్య ఎక్కువ కారిడార్ స్పేస్‌ను వదిలారు. మీ ప్రైవసీకి భంగం కలగకుండా భద్రతను కల్పిస్తూ ఈ ప్రాజెక్టు నిర్మితమైంది.

ప్రత్యేకతలు :
క్లబ్‌హౌజ్
బాంక్వెట్ హాల్, పార్టీలాన్
రూఫ్‌టాప్ పూల్, పార్క్ వ్యూ
ఇండోర్ బ్యాడ్మింటన్, స్క్వాష్ కోర్ట్
చిన్నారులకోసం ప్రత్యేకమైన స్విమ్మింగ్‌పూల్
హెల్త్, వెల్‌నెస్‌కు ప్రత్యేక సదుపాయాలు
ఏరోబిక్, యోగ, మెడిటేషన్ చేసుకునే సౌకర్యం
ఆర్గనిక్ గ్రాసరీ స్టోర్
వెల్‌నెస్ క్లబ్
ఔట్‌డోర్ జిమ్
జాగింగ్ ట్రాక్

https://aspirespaces.com/life-at-ameya/
Aspire Spaces Pvt. Ltd.
Rd Number 17, beside Bank of Baroda, Jawahar Colony, Jubilee Hills, Hyderabad, Telangana 500033 PH: +919797973777
https://aspirespaces.com/

## సమూహ ప్రాజెక్ట్స్ ఎండి మల్లికార్జున్‌కు

# టైమ్స్ బిజినెస్, ఫోర్బ్స్ ఇండియా అవార్డులు






రియల్ ఎస్టేట్‌రంగంలో తనకంటూ ఓ స్థానాన్ని సంపాదించుకున్న సమూహ ప్రాజెక్ట్ ఎన్నో వినూత్నంగా కస్టమర్లకు నమ్మకంగా సేవలందిస్తూ రియల్ ఎస్టేట్ రంగంలో దూసుకుపోతోంది. ఎన్నో అవార్డులను అందుకుంది. తాజాగా టైమ్స్ బిజినెస్ అవార్డును సమూహ ప్రాజెక్ట్స్ ఎండి మల్లికార్జున్ కుర్రా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై నుంచి ఆయన ఈ అవార్డును అందుకున్నారు. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా తమ ప్రాజెక్టులు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఇలాంటి అవార్డులు తమ పనితీరుకు ఓ గుర్తింపుగా నిలుస్తుందన్నారు.

**ఫోర్బ్స్ ఇండియా ఐకనిక్ అవార్డ్**

రియల్ ఎస్టేట్‌రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న మల్లికార్జున్ కుర్రా, మేనేజింగ్ డైరెక్టర్, సమూహ ప్రాజెక్ట్స్ ఫోర్బ్స్ ఇండియా ఐకనిక్ అవార్డు లభించింది. ముంబైలోని నోవెటెల్ హెూటల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ క్రికెటర్ సందీప్ పాటిల్ ఆయనకు ఈ అవార్డులను అందజేశారు.

# మా ప్రెసిడెంట్‌గా మంచు విష్ణు ఎన్నిక



ఇటీవల జరిగిన 'మా' ఎన్నికలలో ప్రత్యర్థి ప్రకాశ్ రాజ్‌పై మంచు విష్ణు విజయం సాధించి మా ప్రెసిడెంట్‌గా ఎన్నియ్యారు.మంచు విష్ణు తో పాటు అతని ప్యానల్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా మాదాల రవి, జనరల్ సెక్రటరీగా వై. రఘుబాబు, జాయింట్ సెక్రటరీగా గౌతంరాజు, ట్రెజరర్‌గా శివబాలాజీలతో పాటు ఈసీ మెంబర్స్ 10 మంది గెలుపొందారు. ప్రకాశ్ రాజ్ ఓడిపోగా ఆయన ప్యానల్ నుంచి ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్‌గా బెనర్జీ, జాయింట్ సెక్రటరీగా ఉత్తేజ్‌లతో పాటు ఈసీ మెంబర్స్ 8 మంది గెలుపొందారు.

'మా' నూతన కార్యవర్గం

అధ్యక్షుడు: **మంచు విష్ణు**
ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్: **శ్రీకాంత్**
వైస్ ప్రెసిడెంట్స్: **మాదాల రవి, బెనర్జీ**
జనరల్ సెక్రటరీ: **వై. రఘుబాబు**
జాయింట్ సెక్రటరీ: **ఉత్తేజ్, గౌతంరాజు**
ట్రెజరర్: **ఎమ్. శివబాలాజీ**
ఈసీ మెంబర్స్:
**శివారెడ్డి , గీతాసింగ్, అశోక్ కుమార్, బ్రహ్మాజీ, శ్రీలక్ష్మి, సి.మాణిక్, ఈటీవీ ప్రభాకర్, తనీష్, ఘర్షణ శ్రీనివాస్, హరినాథ్ బాబు, సురేష్ కొండేటి, శివన్నారాయణ, సంపూర్ణేష్ బాబు, జి.ఎస్. శశాంక్, సమీర్, సుడిగాలి సుధీర్, బొప్పన విష్ణు, కౌశిక్**



# భారీ ప్రాజెక్ట్ చిత్రాల్లో ప్రభాస్

టాలీవుడ్‌లో ప్రభాస్ క్రేజీ అంతాఇంతా కాదు...'బాహుబలి' సినిమాలతో ప్రపంచ వ్యాప్తంగా హీరోగా మారిన ప్రభాస్ ఇప్పుడు చాలా బిజీ అయిపోయారు. భారీ ప్రాజెక్టు చిత్రాల్లో, అదీ పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తూ తన నటనా ప్రతిభను చాటుకుంటున్నారు. వచ్చే రెండేళ్ళలో ఆరు సినిమాలను ప్రేక్షకులకు అందించడానికి రెడీ అవుతున్నారు. ప్రభాస్ హీరోగా రాధా కృష్ణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడికల్ లవ్ డ్రామా 'రాధే శ్యామ్' షూటింగ్ పూర్తి అయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14న విడుదల చేయనున్నారు. అలానే బాలీవుడ్ దర్శకడు ఓం రౌత్ తో చేస్తున్న 'ఆది పురుష్' షూటింగ్ ఇప్పటికే 60 శాతానికి పైగా కంప్లీట్ అయింది. ప్రభాస్ రాముడిగా కనిపించనున్న ఈ పౌరాణిక చిత్రం 2022 ఆగస్ట్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదే క్రమంలో 'కేజీయఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న 'సలార్' సినిమా ఒక పవర్ ఫుల్ యాక్షన్ డ్రామాగా రెడీ అవుతోంది. మోస్ట్ వైలెంట్ మ్యాన్ గా కనిపించనున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ద్వితీయార్థంలో విడుదల కానుంది. ఇక 'మహానటి' ఫేమ్ నాగ్ అశ్విన్ తో పాన్ వరల్డ్ చిత్రాన్ని ఇటీవలే సెట్స్ మీదకు తీసుకెళ్లారు. నవంబర్ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని మేకర్స్ వెల్లడించారు. ఇప్పుడు లేటెస్ట్ గా ప్రభాస్ తన కెరీర్ లో ల్యాండ్ మార్క్ సిల్వర్ జూబ్లీ సినిమా "స్పిరిట్" ను అధికారికంగా ప్రకటించారు. 'స్పిరిట్' చిత్రానికి సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించనున్నారు.



# ఆచార్య డేట్ ఫిక్స్ అంతే...

మెగాస్టార్ చిరంజీవి.. కొరటాల కాంబోలో తెరకెక్కిన 'ఆచార్య' సినిమా విడుదల విషయంలో సస్పెన్స్ నెలకొన్నా చివరకు డిసెంబర్ 17న విడుదల చేయాలనే బలమైన నిర్ణయానికి వచ్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో విడుదల చేయాలనుకున్న ఆచార్యకు కరోనా సెకండ్ వేవ్ అడ్డు వచ్చింది. షూటింగ్ పూర్తి చేసి విడుదలకు సిద్ధం చేసిన ఈ సమయంలో మాత్రం ఇతర సినిమాలు పోటీగా వస్తూ విడుదల విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. పెద్ద ఎత్తున అంచనాలున్న ఆచార్య సినిమా ను డిసెంబర్ 17న విడుదల చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో విడుదలకు సిద్దంగా ఉన్న సినిమాల పరిస్థితి ఏంటీ అనేది కూడా చర్చనీయాంశంగా మారింది.

ఆచార్య సినిమాలో చిరంజీవితో పాటు రామ్ చరణ్ నటించగా కాజల్ తో పాటు పూజా హెగ్డే కూడా హీరోయిన్ గా నటించారు. మొత్తానికి ఈ సినిమా అంచనాలు పీక్స్ లో ఉండగా విడుదల విషయంలో మాత్రం చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భారీ వసూళ్లు సాధిస్తుందనే నమ్మకం ఉన్న ఈ సినిమాను ఖచ్చితంగా ఆలస్యం అయినా పర్వాలేదు కాని మంచి సమయం చూసి విడుదల చేయాలని చిరు అభిమానులు ఆశిస్తున్నారు.

# మహాసముద్రం... హిట్ అవుతుందా?



శర్వానంద్ – సిద్ధార్థ్ హీరోలుగా నటిస్తున్న మహాసముద్రం చిత్రంలో అదితీరావు హైదరి – అను ఇమ్మాన్యుయేల్ లు హీరోయిన్లుగా నటించారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రూపొందిన ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. 'ఆర్ఎక్స్ 100' సినిమాతో దర్శకుడిగా నిరూపించుకున్న అజయ్ భూపతి ఈ చిత్రానికి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తైనట్లు చిత్ర బృందం వెల్లడించింది.' మహా సముద్రం' చిత్రానికి సెన్సార్ బోర్డ్ వారు '%ఖ/ూ%' (యూ/ఏ) సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ మేకర్స్ తాజాగా కొత్త పోస్టర్ ని రిలీజ్ చేశారు. సినిమాలోని ఏడు ప్రధాన పాత్రలు ఇందులో కనిపిస్తున్నాయి. ఇంటెన్స్ లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందింది. ఇప్పుడు సెన్సార్ సర్టిఫికెట్ ను బట్టి ఇందులో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలు ఈ చిత్రంలో ఉన్నట్లు అర్థం అవుతోంది. 'మహా సముద్రం' చిత్రాన్ని సుంకర రామబ్రహ్మం ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మించారు. చేతన్ భరద్వాజ్ ఈ సినిమాకి సంగీతం సమకూర్చారు. రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందించగా.. ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ వర్క్ చేశారు. కొల్లా అవినాష్ దీనికి ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రంలో జగపతి బాబు – రావు రమేష్ – కేజీయఫ్ గరుడ రామ్ – శరణ్య తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇందులో శర్వా – సిద్దార్థ్ ఇంటెన్స్ పాత్రల్లో నటించారు.

# కేజీఎఫ్ రీషూటింగ్ బిజీలో ప్రశాంత్ నీల్



కన్నడ స్టార్ హీరో యష్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన కేజీఎఫ్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న కేజీఎఫ్ 2 ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. కరోనా కారణంగా విడుదల వాయిదా పడుతూ, చివరకు వచ్చే ఏడాది ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్నట్లుగా చిత్ర నిర్మాతలు ప్రకటించారు. అయితే, ఈ సినిమా విడుదల కావడానికి కావాల్సినంత సమయం దొరకడంతో దర్శకుడు ప్రశాంత్ నీల్ అసంతృప్తిగా కొన్ని సీన్స్ పై దృష్టిసారించారట.. షూటింగ్ సమయంలో ఊహించినంతగా కొన్ని షాట్స్ రాకపోవడంతో మరోసారి షూటింగ్ మొదలు పెట్టాడట. తాజాగా కేజీఎఫ్ 2 సినిమా షూటింగ్ బెంగళూరులో జరుగుతోందంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ తో 'సలార్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్న ప్రశాంత్ నీల్.. గ్యాప్ లో కేజీఎఫ్ 2 పై మరోసారి ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్ చిత్రం కావడం.. పైగా యాక్షన్ సీన్స్ ఎక్కువ ఉన్న సినిమా కావడంతో దర్శకుడు మరోసారి రీషూట్ తీస్తున్నట్లు తెలుస్తోంది.



# ఎన్టీఆర్ షోలో స్పెషల్ గెస్ట్‌గా తమన్నా

యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ హోస్ట్ చేస్తున్న "ఎవరు మీలో కోటీశ్వరులు" షో సక్సెస్ ఫుల్ గా సాగుతోంది. హోస్ట్ గా తన మార్క్ చూపిస్తున్నాడు తారక్. ఈ షోకు టీఆర్పీని పెంచడానికి నిర్వహకులు సెలెబ్రిటీలను సైతం ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే ఈ షోకు రామ్ చరణ్, రాజమౌళి, కొరటాల శివ, మహేష్ బాబు, సమంత లాంటి స్టార్స్ హాజరయ్యారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఎపిసోడ్ దసరా సందర్భంగా ప్రసారం చేయనున్నారు. అలాగే ఈ నెలాఖరులోగా సమంత ఎపిసోడ్ ను ప్రసారం చేస్తారని తెలుస్తోంది. తాజాగా ఎన్టీఆర్ షోకు మరో స్పెషల్ గెస్ట్ గా రాబోతోంది. ఆమె మరెవరో కాదు మిల్కీ బ్యూటీ తమన్నా. ఈ షో కోసం తమన్నా ఎపిసోడ్ షూట్ వచ్చే వారంలో జరుగుతుందని టాక్ వినిపిస్తోంది. సెలబ్రెటీలు హాజరు అయిన ఎపిసోడ్స్ కు మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో షో నిర్వాహకులు ఆ విధంగా అయినా ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టారు.



# విడాకులతో ముగిసిన సమంత-నాగచైతన్య వైవాహిక జీవితం

టాలీవుడ్ జంట నాగచైతన్య, సమంత తమ వైవాహిక జీవితానికి స్వస్తి పలికి విడాకులు తీసుకుంటున్నట్లు ఇద్దరు ప్రకటించారు. సమంత, తాను విడిపోతున్నట్లు హీరో నాగచైతన్య ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 'పదేళ్ల పాటు స్నేహంగా ఉండి ఒక్కటయ్యాం. అభిమానులంతా అర్థం చేసుకోవాలి. భవిష్యత్తులో స్నేహితులుగా కలిసి ఉంటాం. నాలుగేళ్ల వివాహబంధానికి తెరదించుతున్నాం' అని నాగచైతన్య ట్విట్టర్ లో పేర్కొన్నారు. సమంత కూడా అదే ప్రకటనను ఇన్‌స్టాగ్రామ్ లో పోస్టు చేశారు. తమ నిర్ణయాన్ని అందరూ గౌరవిస్తారని ఆశిస్తున్నామని సమంత పేర్కొన్నారు. "అవును…మేం విడిపోతున్నాం. మా దారుల్లో మేం పయనించాలని నిర్ణయించుకున్నాం. ఇది ఎంతో ఆలోచించి తీసుకున్న నిర్ణయం. మా దారులు వేరైనా మా మధ్య ఎప్పటికీ ప్రత్యేకమైన బంధం ఉంటుందని నమ్ముతున్నాం. అభిమానులు, సన్నిహితులు, పాత్రికేయులు మా పరిస్థితిని అర్థం చేసుకుంటారని భావిస్తున్నాం. అందరికీ కృతజ్ఞతలు" అంటూ సమంత పేర్కొంది.

కాగా సమంత, నాగచైతన్య విడాకులపై అభిమానులు ఎవరికి తోచినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు కొందరు సినీ నటులు కూడా దీనిపై వ్యాఖ్యానిస్తూ ఇది వారివ్యక్తిగతం ఈ విషయంలో ఇతరుల జోక్యం అవసరం లేదని, వ్యాఖ్యానించడం కూడా తప్పని పేర్కొంటున్నారు. ఏదీ ఏమైనా ఎన్నో సంవత్సరాలు ప్రేమించుకున్న ఈ జంట చివరకు వివాహంతో ఒక్కటై సంసారాన్ని చేసుకుంటున్న సమయంలో ఏమైందో ఏమో ఇప్పుడు విడాకులతో తమ సంసార బంధానికి తెరవేస్తున్నట్లు ప్రకటించారు.

# ఎస్‌పిబి చివరి చిత్రం అన్నాత్తే...



తెలుగువాడైనా, తమిళుల అభిమానమే ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం ఇమేజ్‌ను నిలబెట్టిందనడంలో ఎంత మాత్రం సందేహం లేదు. ఆయనకు తమిళ సీమ ఇచ్చిన విలువ గౌరవం తెలుగు చిత్ర సీమ ఇవ్వలేదు. బాలుకు పద్మ భూషణ్ పద్మ విభూషణ్ వంటి అవార్డులు అన్నీ కూడా తమిళ కోటా నుంచే దక్కింది. తమిళ సీనియర్ హీరోలు సైతం బాలుని ఏ రోజూ కూడా పక్కన పెట్టలేదు. తమ సినిమాల్లో కనీసం ఒక్క పాట అయినా ఆయన చేత పాడించుకుంటూ వచ్చారు. వారిలో సూపర్ స్టార్ రజనీకాంత్ కమల్ హాసన్ ముందు వరసలో ఉన్నారు. తాజాగా బాలు రజనీకాంత్ అన్నాత్తే మూవీకి పాడిన ఇంట్రడక్షన్ సాంగ్‌ను ఇటీవల విడుదల చేశారు. బాలు తొలి పాట తెలుగులో శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్నలోనిది. బాలు చివరి పాట తమిళ సినిమా అన్నాత్తే సినిమాది అని చెప్పవచ్చు.

*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens-2

## Farms & Resorts @ Kolanupaka

Warm Welcome to
URBAN FARMING COMMUNITY

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :

KAKSHAYANI
INFRA AND DEVELOPERS PVT. LTD.

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony, LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**

Surabhi Gardens 1 & 2

### Project Highlights

- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights

- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges










Site Original Photo









Site Original Photos



RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

Toll-Free: **767-100-4000**

NCC Urban

READY TO MOVE-IN




## Enjoy Our Extended Special Offer New Blocks - 7 & 12

**PAY LITTLE**
**10% NOW**

**AVAIL MAX**
**80% LOAN**

**COMPLETE PAY**
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

| 3 & 4 BHK Luxury Units | All Premium Facilities | Excellent Lobbies Wide Corridors | Spacious Floor Plans | Lush Greens | Clubhouse with Amenities |
|---|---|---|---|---|---|

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

## Premium Confominiums of 4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia
@ GACHIBOWLI

ONLY FEW UNITS AVAILABLE



Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

saleshyd@nccurban.com | www.nccurban.com

Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi